


## నెలనెలా నవ్వుల పండగ

## మల్లాది వెంకటకృష్ణమూర్తి స్పెషల్



**ఆపరేషన్ అయిన భర్తని** చూడటానికి వెళ్ళింది ఓ భార్య.

మత్తు మందులోంచి అప్పుడే బయటికి వచ్చిన అతను తన భార్యవంక చూస్తూ చెప్పాడు

"నువ్వెంత అందగత్తెవి" మత్తులోకి వెళ్ళిపోయి, కాస్సేపాగి మళ్ళీ కళ్ళుతెరిచి చూసి తన భార్యతో చెప్పాడా భర్త.

"నీవు సౌందర్య రాశివి"

అంతలోనే అతని కళ్ళు మత్తువల్ల మూతలు పడ్డాయి.

తన భర్త పొగడ్తలకి సంతోషపడ్డ భార్య భర్త మంచం పక్కనే కూర్చుంది. అతనికి పూర్తిగా మత్తు దిగిపోయాక చెప్పాడు

"కాసిన్ని మంచినీళ్ళివ్వు.."

మళ్ళీ తన భర్త తనని పొగడక పోవడంతో నిరాశ పడి భర్తకు మంచినీళ్ళిచ్చాక అడిగింది

"నా అందం వూసెత్తరే?"

"మత్తు మందు పూర్తిగా దిగిపోయింది" జవాబు చెప్పాడా భర్త...!!

**

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

లేడీస్ కాలేజీలో బయాలజీ ప్రొఫెసర్ పాఠం చెబుతోంది.

"సూక్ష్మ క్రిములు కంటికి కనబడవు. వాటి మూలంగా చాలా రోగాలు వస్తాయి. మనం జాగ్రత్తగా ఉండాలి. ఉదాహరణకు ఓ మగాడు ఆడదాన్ని ముద్దుపెట్టుకుంటే కనీసం యాభైవేల సూక్ష్మ క్రిములు అతని నోట్లోంచి స్త్రీ నోట్లోకొస్తాయి. అదెంత ప్రమాదమో ఊహించుకోండి. వాటిని ఆపడానికి మనమేం చేయాలి?"

వెనక బెంచినుంచి ఠక్కున సమాధానం చెప్పింది ఒక కొంటె పిల్ల.

"అంత ఖంగారుపడ్డం దేనికి ఆ సూక్ష్మ క్రిములనన్నింటినీ అతనికి తిరిగిచ్చేస్తే ఏ గొడవా ఉండదుకదా"

❦❦❦

తల్లి కొడుకుని అడుగుతోంది– "ఏరా ఉద్యోగం ఎందుకు మానేశావు?"

"మేనేజర్‌గాడి మీద కోపం వచ్చిందిలే."

"ఎందుకురా గొడవ?"

"నేను వందరూపాయలు దొంగిలించానన్నాడు వాడు."

"నువ్వు తీయలేదని చెప్పకపోయావా?"

"నేను తీశానని రుజువు చేశాడమ్మా. అందుకేగా నాకు కోపం వచ్చింది."

❦❦❦

తండ్రీ కొడుకులు కలిసి వెళ్తున్నారు. "ఏమిట్రా ఆ అవతారం. పోలిగాడిలా ఆ జుట్టు, ఆ గుడ్డలు, గూళ్ళెగరేస్తూ ఆ నడక? నీతో కలిసి రోడ్డుమీద నడవాలంటేనే సిగ్గుగా ఉంది. రౌడీ వెధవలా తయారవుతున్నావు ఛఛ" తండ్రి విసుక్కున్నాడు.

కొంత దూరం వెళ్ళాక వాళ్ళనెరుగున్న ఒకాయన పలకరించాడు.

"అన్నీ తండ్రి పోలికలే వయస్సులో ఉన్నప్పటి మీ నాన్న గుర్తొస్తున్నాడు. అచ్చంగా నీ మాదిరిగానే ఉండేవాడు" అన్నాడాయన.

"ఇంతకు ముందు ఆ సంగతే చెప్పాడు మా నాన్న" అంటూ తండ్రివంక గుర్రుగా చూశాడు కొడుకు.

❦❦❦

ఒక పెద్దమనిషి మతిమరుపుకు వైద్యం చేయించుకుంటున్నాడు. అలా నెలరోజులు గడిచిపోయాయి. బంధువొకాయన వచ్చి ఆ పెద్దమనిషి భార్యనడిగాడు.

"ఏవమ్మా మీ ఆయనలో మార్పేమైనా కనిపించిందా?"

"నిన్న ఆటోలో డాక్టరు దగ్గరకెళ్ళాం. దిగిన తర్వాత ఆయన జేబులోంచి పర్సు తీసి, ఆటో ఛార్జి నా చేతిలో పెట్టి, 'రావే వెళ్దాం ' అంటూ డ్రైవరు చెయ్యి పట్టుకుని లాక్కెళ్ళారు."

❦❦❦

నిత్య జీవితంలో సంఘటనలయితే తేలికగా అర్ధమవుతాయని ఒక స్కూలు మాస్టారు నాలుగో క్లాసు కుర్రాణ్ణి ఇలా ప్రశ్నించాడు.. "మీ మామయ్య ఇంటద్దె నాలుగు వందల యాభై, కిరాణా కొట్టువాడికి ఏడువందల పది, పాలవాడికి మూడువందల ఇరవై బాకీ ఉన్నాడనుకో. అతను మొత్తం ఎంతివ్వాల్సి ఉంటుంది?"

విద్యార్థి తడుముకోకుండా జవాబు చెప్పాడు –

"ఏమీ ఇవ్వక్కర్లేదండీ. అందాక వస్తే మా మామయ్య రాత్రికి రాత్రి ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోతాడు."

❦❦❦

"ఏమిట్రా మూర్తీ నిన్నటివరకు మంచి హుషారుగా ఉన్నావు. హఠాత్తుగా అలా బిక్క మొహం వేశావేమిటి"

"మా అత్తగారిని ఎవరోగానీ ఎత్తుకుపోయారు. వారం రోజులయింది."

"అరే పాపం ఆచూకీ ఏమయినా తెలియలేదా?"

"వాళ్ళెవరో గానీ చీటీ పంపారు. వెంటనే యాభైవేల రొక్కం అందచేయమన్నారు రేపొద్దుటిలోగా."

"ఇవ్వకపోతే ఏం చేస్తారట?"

"మా అత్తగారిని తిరిగి భద్రంగా మా ఇంట్లో వదిలిపెట్టేస్తారట. ప్చ్."

❦❦❦

ఓ బంగారు వన్నె చిన్నది ఒంటరిగా రోడ్డుమీద నడిచి వెళుతోంది పల్లె ప్రాంతంలో. ఆ దారిన కారులో పోతున్న యువకుడు ఆగి ఆమెను తన కారులో ఎక్కించుకున్నాడు. కొంత దూరం వెళ్ళాక –

"మీరు చాలా అందంగా కనిపిస్తున్నారు. ఎందుకని?" అనడిగాడు యువకుడు.

"ఆ రహస్యం మీకు తెలుసు."

"ఏమిటది?"

"ఇంకాసేపట్లో మీ కారులో పెట్రోల్ అయిపోతే అప్పుడు తెలుస్తుంది. నేనెంత అందంగా ఉన్నదీ"

బట్టతలలమీద జుట్టు మొలిపించే హైరాయిల్‌ని అమ్ముతున్నాడొకాయ రోడ్డుమీద. లౌడ్ స్పీకర్లో దాని గుణగణాలను విపరీతంగా పొగుడుతున్నాడు. అదంతా కాసేపు విన్న తర్వాత ఒక బట్టతల పెద్దమనిషి అతగాడి దగ్గరకొచ్చి – "ఏవండీ మీ కేశవృద్ధి తైలం నమ్మకంగా పనిచేస్తుందని గ్యారంటీ ఏమిటి?" అని ప్రశ్నించాడు.

"అదుకే కదా స్వామీ ఈ తైలం ప్రతి సీసాతోపాటు ఒక దువ్వెన కూడా ఇస్తున్నాము. అంతకు మించిన గ్యారంటీ ఏముంటుంది?"

COMMENTS